Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 20 ] AMARAVATI, MONDAY, 22nd NOVEMBER , 2021.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd November, 2021.

### L. A. Bill No. 20 of 2021

**A BILL FURTHER TO AMEND THE MUNICIPAL CORPORATIONS ACT, 1955.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Second Year of the Republic of India as follows,-

1. (1) This Act may be called the Municipal Corporations (Amendment) Act, 2021. Short title and Commencement.

(2) Section 2 shall be deemed to have come into force with effect on and from the 27th October, 2021.

(3) Section 3 shall be deemed to have come into force with effect on and from the 12th January, 2020

2. In the Municipal Corporations Act, 1955 (herein after referred to as the Principal Act), in section 70-F, the expression "by sections 70-A to 70-D (both inclusive)" shall be omitted. Amendment of section 70-F. Act No.II of 1956.

3. After section 70-FF of the Principal Act, the following shall be inserted, namely,- Insertion of new section 70-FFA.

"70-FFA. Notwithstanding anything contrary contained in the Acts and Rules made there under, the Commissioner and Director of Municipal Administration or the District Collector as the case may be shall be the Competent Authority in respect of:

| | |
|---|---|
| (i) Fixation of strength of Elected Members of the Municipal Corporations | Commissioner and Director of Municipal Administration |
| (ii) Reservations of Offices of various categories i.e., STs, SCs, BCs and Women in the Municipal Corporations | Commissioner and Director of Municipal Administration. |
| (iii) Delimitation of Wards (Division of Municipal Corporation into Wards) in Municipal Corporations | Commissioner and Director of Municipal Administration. |
| (iv) Determination of specific Wards in which reserved seats shall be set apart to STs, SCs, BCs & Women categories in Municipal Corporations | Respective District Collectors. |

Act No 6 of 1965.
Act No 1 of 1891.

*Explanation*: For the purposes of this section, the Commissioner and Director of Municipal Administration shall be as is referred to under section 63 of the Andhra Pradesh Municipalities Act, 1965 and the term District Collector shall mean the District Collector as defined under the Andhra Pradesh General Clauses Act, 1891.

Validation

4. Notwithstanding anything containing in the Principal Act, any Judgement, decree or order of a court, or any other authority, every action taken or thing done by the Commissioner and Director of Municipal Administration/ District Collectors in exercise of the powers conferred under section 70-FFA or the principal Act shall not be deemed to be invalid or ever to have become invalid by reason of the fact that such actions were taken or such things were done by such Commissioner and Director of Municipal Administration/District Collectors, when the power in this behalf had not been entrusted to him under the provisions of the said principal Act, and accordingly, any action taken or things done by such Director of Municipal Administration/District Collectors, shall for all purposes be deemed to be and deemed to have always been, taken or done in accordance with the provisions of this principal Act, as amended by this Act.

**4.** (1) The Municipal Corporations (Amendment) Ordinance, 2021 is hereby repealed. **Repeal and Savings.**

**Ordinance No. 19 of 2021.**

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said Ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

By exercising the powers conferred under Section 70-F of the Municipal Corporations Act 1955, Section 11 of Visakhapatnam Municipal Corporation Act, 1979, section 11 of Vijayawada Municipal Corporation Act, 1981 and Section 18 of the A.P. Municipal Corporations Act, 1994 and the Rules made thereunder, the Government has delegated certain functions to the Commissioner & Director of Municipal Administration and the District Collectors, as the case may be, to carry out certain preparatory electoral processes for the purpose of the Act. The Commissioner & Director of Municipal Administration and the District Collectors by exercising such powers delegated to them have approved/issued Notifications with regard to Delimitation of Wards, Reservation of seats to STs, SCs, BCs and Women and for Fixation of Strength of Wards, Determination of Specific Wards to various Categories in the Municipal Corporations and thereafter elections were conducted to certain Municipal Corporations and elections are due to some other Municipal Corporations.

Now certain doubts have arisen as to whether the Government could delegate above mentioned powers under Section 70-F of the Municipal Corporations Act, 1955. Though respective Acts conferred the Rule making power on the Government, and the Government by exercising the power to make Rules have delegated some of its powers to the Commissioner & Director of Municipal Administration or District Collectors, as the case may be, a doubt has arisen with regard to the content and wording in the delegation orders of the Government arising from the draftsmanship of the same, though the intent of the Government was clear to authorize the Commissioner & Director of Municipal Administration and the District Collectors in place of the earlier rules, which empowered the Government in that behalf.

No substantive rights of any person will be affected by the proposed amendments brought into force with retrospective effect and the amendments are made to prevent miscarriage of justice and in the larger Public Interest. The said course is necessary to avoid legal complications as a Writ Petition was also filed questioning the validity of the powers exercised by the Commissioner & Director of Municipal Administration.

With the ever-increasing number of functions being performed by the Government under the provisions of the Act, it is essential that there is a legislative sanction to the Government to empower to authorize delegation of powers. In view of the prevailing COVID pandemic situation, it is unlikely that the Legislature Session would be convened any time soon and the overriding urgency in the subject matter is to secure the statutory support and justification for all the processes undertaken by the State.

Accordingly it has been decided to amend section 70-F and also to insert a new section 70-FFA to the Municipal Corporations Act, 1955.

As the Legislature of the State is not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Municipal Corporations (Amendment) Ordinance, 2021 (Andhra Pradesh Ordinance No. 19 of 2021) was promulgated by His Excellency the Governor on the 22nd October, 2021 which has been published in the Andhra Pradesh Gazette on 27th October, 2021.

The present Bill seeks to replace the said Ordinance and to give effect to the above decision.

**B.SATYANARAYANA,**
MINISTER FOR MUNICIPAL
ADMINISTARTION AND URBAN
DEVELOPMENT DEARTMENT.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

0000

The Municipal Corporations (Amendment) Bill, 2021, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**B.SATYANARAYANA,**
MINISTER FOR MUNICIPAL
ADMINISTARTION AND URBAN
DEVELOPMENT DEARTMENT.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో

2021, నవంబరు నెల, 22 వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2021లోని 20 వ శాసనసభ బిల్లు

**పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1955ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును పురపాలక కార్పొరేషన్ల (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము

(2) 2వ పరిచ్ఛేదము, 27 అక్టోబరు, 2021వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

(3) 3వ పరిచ్ఛేదము, 12 జనవరి, 2020వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

2. పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1955 (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టముగా పేర్కొనబడు)లోని, 70-ఎఫ్ పరిచ్ఛేదములో "70-ఏ నుండి 70-డీ వరకు గల (రెండూ కలుపుకొని) పరిచ్ఛేదముల ద్వారా" అను పదబంధమును వదలి వేయవలెను. 70-ఎఫ్ పరిచ్ఛేదమునకు సవరణ. 1956లోని IIవ చట్టము.

3. ప్రధాన చట్టములోని 70-ఎఫ్ఎఫ్ పరిచ్ఛేదము తరువాత, ఈ క్రింది దానిని చొప్పించవలెను, అదేదనగా,- 70-ఎఫ్ఎఫ్ఏ అను కొత్త పరిచ్ఛేదమును చొప్పించుట.

"70-ఎఫ్ఎఫ్ఏ. ఈ చట్టములు మరియు వాటి క్రింద చేసిన నియమములలో ఉన్న దానికి విరుద్ధంగా ఏమి ఉన్నప్పటికినీ, ఈ క్రింది విషయములలో పురపాలక పరిపాలన కమీషనర్ మరియు డైరెక్టరు లేదా జిల్లా కలెక్టరు సందర్భానుసారంగా సమర్థ ప్రాధికారిగా ఉండవలెను:

| | | |
|---|---|---|
| (i) | పురపాలక కార్పొరేషన్లకు ఎన్నికయిన సభ్యుల సంఖ్యా బలము నిర్ధారణ | పురపాలక పరిపాలన కమీషనర్ మరియు డైరెక్టరు. |
| (ii) | పురపాలక కార్పొరేషన్లలో పలు కేటగిరీలు అంటే ఎస్‌టిలు, ఎస్‌సిలు, బీసీలు మరియు మహిళలకు పదవులలో రిజర్వేషన్లు | పురపాలక పరిపాలన కమీషనర్ మరియు డైరెక్టరు. |

| | |
|---|---|
| (iii) పురపాలక కార్పొరేషన్లలో వార్డుల పునర్విభజన (పురపాలక కార్పొరేషన్‌ను వార్డులుగా విభజించుట) | పురపాలక పరిపాలన కమీషనర్ మరియు డైరెక్టరు. |
| (iv) పురపాలక కార్పొరేషన్లలో ఎస్టిలు, ఎస్సిలు, బీసీలు మరియు మహిళా కేటగిరీలకు ప్రత్యేకించే రిజర్వుడు సీట్లలో నిర్దిష్టమైన వార్డులను నిర్ధారించుట. | ఆయా జిల్లాల కలెక్టర్లు. |

1965లోని 6వ చట్టము.

1891లోని 1వ చట్టము.

విశదీకరణ : ఈ పరిచ్ఛేదపు ప్రయోజనముల నిమిత్తము, పురపాలక పరిపాలన కమీషనర్ మరియు డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ పురపాలికల చట్టము, 1965లోని 63వ పరిచ్ఛేదము క్రింద నిర్దేశించిన విధంగానే ఉండవలెను మరియు జిల్లా కలెక్టరు అను పదము, ఆంధ్రప్రదేశ్ సాధారణ ఖండముల చట్టము, 1891 క్రింద నిర్వచించిన విధంగానే జిల్లా కలెక్టరు అను అర్థమును కలిగివుండవలెను.

శాసనమాన్యత.

4. ప్రధాన చట్టము మరియు న్యాయస్థానపు లేక ఏదేని ఇతర ప్రాధికార సంస్థ యొక్క తీర్పు, డిక్రీ లేక ఉత్తరువులో ఏమి ఉన్నప్పటికీ, సదరు ప్రధాన చట్టములోని నిబంధనల క్రింద పురపాలక పరిపాలన శాఖ కమీషనరు మరియు డైరెక్టరు/జిల్లా కలెక్టర్లకు ఇందుకోసం అధికారమునే ఈయకుండా ఉండినపుడు, అట్టి పురపాలక పరిపాలన శాఖ కమీషనరు మరియు డైరెక్టరు/జిల్లా కలెక్టర్లచే అట్టి చర్యలు తీసుకొనబడినవి లేదా అట్టి కార్యములు చేయబడినవి అన్న వాస్తవ అంశం కారణంగా ప్రధాన చట్టములోని 70-ఎఫ్ఎఫ్ఏ పరిచ్ఛేదము క్రింద ప్రదత్తము చేసిన అధికారములను వినియోగిస్తూ తీసుకొనిన ప్రతిచర్య చేసిన ప్రతి కార్యము శాసనమాన్యతను కోల్పోయినట్లుగా లేదా ఎప్పుడూ శాసనమాన్యత లేనిదయినట్లుగా భావించబడరాదు మరియు తదనుసారంగా అట్టి పురపాలక పరిపాలన శాఖ కమీషనరు మరియు డైరెక్టరు/జిల్లా కలెక్టర్లు తీసుకొనిన ఏదేని చర్య లేదా చేసిన కార్యములు, ఈ చట్టము ద్వారా సవరించబడిన ప్రధాన చట్టములోని నిబంధనల ప్రకారము ఉండినట్లుగాను మరియు తీసుకొనబడినట్లు లేక చేసినట్లుగాను అన్ని ప్రయోజనముల నిమిత్తము ఎప్పటికీ భావించబడవలెను.

రద్దు మరియు వ్యావృత్తులు.

5. (1) పురపాలక కార్పొరేషన్ల (సవరణ) అధ్యాదేశము, 2021 ఇందు మూలముగా రద్దు చేయడమైనది.

2021లోని 19వ అధ్యాదేశము.

(2) ఆ విధంగా రద్దు చేయబడినప్పటికీ, సదరు అధ్యాదేశము క్రింద ఏదైనా చేసిన లేక ఏదేని చర్య తీసుకున్నప్పటికీ, ఈ చట్టము క్రింద చేసిన లేదా తీసుకున్నట్లుగా భావించబడవలెను.

## ఉద్దేశాలు – కారణాలు

పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1955లోని 70-ఎఫ్ పరిచ్ఛేదము, విశాఖపట్టణ పురపాలక కార్పొరేషన్ చట్టము, 1979లోని 11వ పరిచ్ఛేదము, విజయవాడ పురపాలక కార్పొరేషను చట్టము, 1981లోని 11వ పరిచ్ఛేదము మరియు ఆంధ్రప్రదేశ్ పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1994లోని 18వ పరిచ్ఛేదము మరియు వాటి క్రింద చేసిన నియమముల క్రింద ప్రదత్తము చేసిన అధికారములను వినియోగించుట ద్వారా ప్రభుత్వము ఈ చట్టపు ప్రయోజనము నిమిత్తము కొన్ని సన్నాహక ఎన్నికల ప్రక్రియలను నిర్వహించడానికై పురపాలక పరిపాలన శాఖ కమీషనరు మరియు డైరెక్టరు మరియు జిల్లా కలెక్టర్లకు, సందర్భాన్నిబట్టి, కొన్ని కృత్యములను ప్రత్యాయోజనము చేసినందున వారికి ప్రత్యాయోజనము చేసిన అట్టి అధికారములను వినియోగించుట ద్వారా పురపాలక పరిపాలన శాఖ కమీషనరు మరియు డైరెక్టరు మరియు జిల్లా కలెక్టర్లు పురపాలక కార్పొరేషన్లలో వార్డుల విభజన ఎస్‌సిలు, ఎస్‌టిలు, బీసీలు మరియు మహిళలకు సీట్ల రిజర్వేషను మరియు వార్డుల సంఖ్యను నిర్ణయించుట వివిధ కేటగిరీలకు నిర్దిష్ట వార్డుల నిర్ధారణకు సంబంధించి అధిసూచనలను ఆమోదించినందున/జారీచేసినందున మరియు అటు పిమ్మట కొన్ని పురపాలక కార్పొరేషన్లకు ఎన్నికలను నిర్వహించుట జరిగినందున మరియు కొన్ని ఇతర పురపాలక కార్పొరేషన్లకు ఎన్నికలు జరగవలసియున్నది.

పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1955లోని 70-ఎఫ్ పరిచ్ఛేదము క్రింద పైన పేర్కొన్న అధికారములను ప్రభుత్వము ప్రత్యాయోజనము చేయగలిగినదా అన్న విషయమై ఇప్పుడు కొన్ని సందేహాలు ఉత్పన్నమైనందున, సంబంధిత చట్టములు, ప్రభుత్వముపై నియమమును చేయు అధికారమును ప్రదత్తము చేసినప్పటికీ, మరియు నియమములను చేయుటకు అధికారమును వినియోగించుట ద్వారా ప్రభుత్వము తన అధికారములను కొన్నింటిని పురపాలక పరిపాలన శాఖ కమీషనరు మరియు డైరెక్టరుకు లేక జిల్లా కలెక్టర్లకు, సందర్భాన్నిబట్టి ప్రత్యాయోజనము చేసినప్పటికీ, అందుకోసం ప్రభుత్వమునకు అధికారమిచ్చిన ఇదివరకటి నియమముల స్థానములో పురపాలక పరిపాలన శాఖ కమీషనరు మరియు డైరెక్టరు మరియు జిల్లా కలెక్టర్లకు అధికారమీయవలెనని ప్రభుత్వము స్పష్టమైన ఉద్దేశ్యముతో ఉన్నప్పటికీ ప్రభుత్వ ప్రత్యాయోజన ఉత్తర్వుల ముసాయిదా రచనలోని విషయము మరియు పద ప్రయోగమునకు సంబంధించి ఒక సందేహము ఉత్పన్నమైనది.

పూర్వవర్తింపుతో అమలులోనికి తీసుకువచ్చిన ప్రతిపాదిత సవరణల ద్వారా, ఏ వ్యక్తి యొక్క స్థిరమైన హక్కులను ప్రభావితం చేయనందున మరియు న్యాయ విఘాతమును నివారించుటకు మరియు మరింత ఎక్కువ ప్రజాహితము దృష్ట్యా సవరణలను చేసినందున మరియు పురపాలక పరిపాలన శాఖ కమీషనరు మరియు డైరెక్టరు వినియోగించు అధికారముల శాసనమాన్యతను ప్రశ్నించుచూ ఒక రిట్ పిటీషను కూడా దాఖలైన కారణంగా న్యాయపరమైన చిక్కులను నివారించుటకు సదరు ప్రక్రియ అవసరమైనది.

ఈ చట్టములోని నిబంధనల క్రింద ప్రభుత్వముచే నిర్వహించబడుచున్న కృత్యముల సంఖ్య ఎప్పుడూ పెరుగుతున్నందున అధికారముల ప్రత్యాయోజనమునకు ప్రాధికారమిచ్చుటకై ప్రభుత్వమునకు అధికారమిచ్చుటకుగాను ఒక శాసనిక అనుమతి అత్యవసరమై ఉన్నందున, వ్యాపించియున్న కోవిడ్ మహమ్మారి పరిస్థితి దృష్ట్యా శాసనసభ త్వరలో సమావేశము కాకపోవచ్చునను కారణము చేత మరియు రాష్ట్ర ప్రభుత్వము చేపట్టు అన్ని ప్రక్రియలకు శాసనిక మద్దతు మరియు సమర్థనీయతను పొందుటకు ఈ ప్రస్తావన విషయములో అధిగమించే అత్యావశ్యకత ఉన్నది.

తదనుసారముగా, పురపాలక కార్పొరేషన్ల చట్టము, 1955 యొక్క 70-ఎఫ్ పరిచ్ఛేదమును సవరించుటకు మరియు 70-ఎఫ్ఎఫ్ఏకు అను క్రొత్త పరిచ్ఛేదమును కూడా చొప్పించుటకు నిర్ణయించబడినది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి, సమావేశములో లేనందున, మరియు పై నిర్ణయమును వెంటనే అమలుచేయవలెనని నిర్ణయించినందున మాన్యశ్రీ గవర్నరు 22 అక్టోబరు, 2021న తేదీన జారీచేసిన పురపాలక కార్పొరేషన్ల (సవరణ) అధ్యాదేశము, 2021 (2021లోని 19వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 27 అక్టోబరు, 2021వ తేదీన ఆంధ్రప్రదేశ్ గెజెటులో ప్రచురించడం జరిగింది.

ఈ బిల్లు, పైన పేర్కొనిన లక్ష్యములను సాధించుటకు మరియు సదరు అధ్యాదేశము స్థానే ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

బొత్స సత్యనారాయణ,
పురపాలక పరిపాలన మరియు
పట్టణాభివృద్ధి శాఖ మంత్రి.

**<u>ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.</u>**

పురపాలక కార్పొరేషన్ల (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బొత్స సత్యనారాయణ,
పురపాలక పరిపాలన మరియు
పట్టణాభివృద్ధి శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.